జిల్లా కేంద్రంలోని 5వవార్డులోని బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ గోర్ల ప్రమీలాప్రేమ్ తండ్రి దానేల్ మృతి చెందగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, బండారు కృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, ఇమ్రాన్, నాయకులుపా ల్గొన్నారు. -వన పర్తి, డిసెంబర్ 21

సంక్షిప్త సమాచారం

చేనేత కార్మికులు వివరాలు నమోదు చేసుకోవాలి

అమరచింత, డిసెంబర్ 21: చేనేత, దాని అనుబంధ రంగాలకు చెందిన కార్మికులు ప్రభుత్వం జౌళిశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందేందుకు పూర్తి వివరాలను టీ నేతన్న యాప్‌లో నమోదు చేసుకోవాలని వనపర్తి జిల్లా చేనేత జౌళిశాఖ సంచాలకులు గోవిందయ్య, సహాయ సంచాలకులు రాజేశ్వర్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. చేనేత కార్మికులు తమ ఫోన్‌లో ప్లేస్టోర్‌లో టీ నేతన్న యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని దానిని ఓపెన్ చేసుకొని ప్రభుత్వ గుర్తింపు కలిగిన జియో ట్యాగ్ నెంబర్‌తోపాటు తమ వివరాలు, అనుబంధ కార్మికుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఈనెల 30వ తేదీ వరకు నమోదుప్రభుత్వం గడువు విధించిందన్నారు.

సబ్సిడీపై చొప్ప కత్తిరించే యంత్రాలు

గోపాల్‌పేట, డిసెంబర్ 21 : సబ్సిడీపై చొప్ప కత్తిరించే యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు మండల పశువైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. కావాల్సిన రైతులు మండలకేంద్రంలోని పశువైద్యశాలను సంప్రదించాలని సూచించారు. 2 హెచ్‌పీ 3బ్లేడ్స్ మోటర్ కోసం రైతు వాటా రూ. 31వేలు, 3 హెచ్‌పీ 3 బ్లేడ్స్ సింగిల్ ఫేస్ మోటర్ కోసం రూ. 36,500, 3 హెచ్‌పీ 3 బ్లేడ్స్ 3 ఫేస్ మోటర్ కోసం రూ.38వేలు రైతు వాటాగా కట్టాల్సి ఉంటుందన్నారు. రైతు వాటా డబ్బులు డీవీఏహెచ్‌వో వనపర్తి పేర డీడీ తీసి, డీడీతోపాటు, దరఖాస్తు ఫారం స్థానిక పశువైద్యాధికారికిఅ ందజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు మాత్రమే వర్తిస్తుందన్నారు.

నేడు వడ్డేపల్లి మండల సర్వసభ్య సమావేశం

వడ్డేపల్లి, డిసెంబర్ 21: శాంతినగర్‌లో ఎంపీపీ రజితమ్మ అధ్యక్షతన మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీంద్ర ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు,అ ధికారులుసమ యానికి హాజరుకావాలని కోరారు.

రేపు ఉత్తర ద్వార దర్శనం

వడ్డేపల్లి, డిసెంబర్ 21: మార్గశిర మాసం శుక్ల ఏకాదశి సందర్భంగా శాంతినగర్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 23న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తరద్వార దర్శనం కల్పించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్తరద్వార దర్శనానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 6గంటల నుంచి దర్శనం, సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం, అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని కరుణ కటాక్షాలనుపొ ందాలనికో రారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

మల్దకల్, డిసెంబర్ 21 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని 23వ తేదీన ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 5 గంటలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకుఉ త్తర ద్వారం గుండా స్వామి దర్శనం కోసం చేసుకోవచ్చన్నారు.

బాధిత రైతుకు నష్టపరిహారం అందజేత

పాన్‌గల్, డిసెంబర్ 21 : మండలంలోని శాగాపూర్ గ్రామంలో వంగూరు కురుమయ్య చెందిన గేదె ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతంతో మృత్యువాత పడింది. దీంతో బాధిత రైతు విషయాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా నష్టపరిహారం కింద రూ.40వేలు మంజూరు చేసింది. శుక్రవారం సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తిరుపతి యాదవ్ కలిసి రూ.40వేల చెక్కును బాధిత రైతుకు అందజేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు హలీంపాషా, తిరుపతయ్య, కొండలయ్య, జంపయ్య, రఘు రాములుపా ల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 21 : గ్రామాల్లో అర్హులైన ప్రతిఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని రుక్కన్నపల్లి, దొంటికుంటతండాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారుల చెంతకు తీసుకెళ్లడమే కాకుండా, కొత్త లబ్ధిదారుల గుర్తింపులో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామాల్లోని నర్సరీ పనులను ఆయన పరిశీలించి మొక్కలను జాగ్రత్తగా పెంచాలని, ఉదయం, సాయంత్రం వేళలో క్రమం తప్పకుండా నీరు పట్టాలన్నారు.

VIVEKANANDA COLLEGE OF COMPUTER SCIENCES (VKSD)
Approved by AICTE, Recognized by Govt. of T.S. Affiliated to Palamuru University.
Shadnagar, Ranga Reddy (Dist) 509 216.
Tel: 9866958815, 9866957188. Email: vksd.pu@gmail.com

Applications are invited from qualified & Experiences candidates for the following positions.

Designation	Discipline
Associate Professor / Assistant Professor	MBA

Qualification, experiences & Salary as per AICTE Norms. Eligible candidates can send their resume to the following Email: on 25-12-2023.
Email: vksd.pu@gmail.com
SECRETARY & CORRESPONDENT

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PASSPORT MISSING
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నేను అనగా Mohd. Khader Mohiuddin S/o Mohd. Taqi Uddin, R/o H.No: 6-4-92/5/A, Hanumanpura of మహబూబ్‌నగర్ నివాసిని, నా యొక్క పాస్‌పోర్ట్ మహబూబ్‌నగర్ ఏరియాలో మిస్ అయినది, నా యొక్క పాస్‌పోర్ట్ నెంబర్ E8095967 గలది, పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినచో నాకు తెలియజేగలరు.
9396322047

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పిపిఎంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 92814452762, 9515108830.
NT-314474

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి ఆతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

- ఎంపీపీ బేగం, ఇన్‌చార్జి ఎంపీడీవో గోవిందరావు
- సాఫీగా అలంపూర్ మండల సర్వసభ్య సమావేశం

అలంపూర్, డిసెంబర్ 21: గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎంపీపీ బేగం, ఇన్‌చార్జి ఎంపీడీవో గోవిందరావు పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఐకేపీ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉదయం 11గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం 12గంటలకు ప్రారంభమైంది. అధికారులు కూడా మొక్కుబడిగా ప్రగతినివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ.. మండలంలోని ఆయా శాఖల అధికారులు గ్రామాల పర్యటనకు వచ్చినప్పుడు సర్పంచులకు సమాచారం ఇవ్వడంలేదని ఆరోపించారు. అలాగే నెలకోమారు నిర్వహించే గ్రామసభలకు ఆయా శాఖల అధికారులు హాజరుకావడంలేదని ఆరోపించారు. కొన్నిశాఖల అధికారులు మండలస్థాయి అధికారులు కాకుండా కార్యాలయ కింది స్థాయి అధికారులు హాజరయ్యారు. మండల ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు కిందిస్థాయి అధికారులు సరైన సమాధానాలు ఇవ్వలేకపోవడంపై ఎంపీడీవో కల్పించుకొని ఆయా శాఖల మండలస్థాయి అధికారులు మాత్రమే పూర్తి ప్రగతినివేదికలతో

మండల సమావేశంలో ప్రగతి నివేదికను చదివి వినిపిస్తున్నఅధి కారులు

కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. నివేదికల్లో చదివి వినిపించిన కొన్ని అంశాలపై ఆయా శాఖల అధికారులు కొంత మంది ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వడంలో తడబడ్డారు. మరోసారి ఇలా జరగడానికి వీల్లేదని, కచ్చితంగా బాధ్యతగల అధికారి మాత్రమే మండల సమావేశానికి హాజరుకావాలని, హాజరుకానివారిపై కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సర్పంచుల పదవీ కాలం 2024 జనవరి 30వ తేదీన ముగుస్తుండంతో ఈ పదవీకాలంలో ఇదే చివరి మండల సర్వ సభ్య సమావేశం కానుంది. కార్యక్రమంలో జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్, వైస్‌ఎంపీపీ అనురాధ, కోఆప్షన్ మెంబర్ మహబూబ్ అలీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పీజీ సెంటర్‌కు బస్సు నడపాలి

గద్వాల రూరల్, డిసెంబర్ 21 : పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలకు బస్సు నడపాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య గురువారం డీఎంకు వినతి పత్రం అందజేశారు. జిల్లాకేంద్రంలో అగ్రహారంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పీజీ కళాశాలకు వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేకంగా బస్సును ఏర్పాటు చేయాలని కోరుతూ డిపో మేనేజర్ మంజులకు వినతిపత్రం అందజేశారు. దీనిపై డీఎం సానుకూలంగా స్పందిస్తూ జనవరి 1 తర్వాత బస్సు సర్వీసును ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చిన్న, అశోక్, నరేశ్ ఉన్నారు.

విద్యార్థుల ప్రగతికి కృషిచేయాలి

- డీఈవో సిరాజుద్దీన్

కేటీదొడ్డి, డిసెంబర్ 21: పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని డీఈవో సిరాజుద్దీన్ అన్నారు. మండలంలోని ఇర్కిచేడు గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించి ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలకు సంబంధించిన పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్‌లో వివరాలు నమోదు చేయించారు. పాఠశాలకు సంబంధించిన ఎఫ్‌ఆర్ఎస్ వివరాలను ప్రధానోపాధ్యాయులు ఎలీషాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ హంపయ్య, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరగిద్దలో మొసలి కలకలం

గట్టు, డిసెంబర్ 21 : మండలంలోని ఆరగిద్ద శివారులో మొసలి కనబడినట్లు తెలిపిన వార్త కలకలం రేపింది. గ్రామానికి చెందిన పోతుల రామయ్య పొలంలోని ఓ గుంతలో మొసలి కనబడిందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై అందరూ అప్రమత్తంగా ఉండాలని వారు కోరుతున్నారు. అటవీ శాఖాధికారులు స్పందించి మొసలిని స్వాధీనం చేసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆకట్టుకున్న సృజన టాలెంట్ టెస్ట్

వనపర్తి టౌన్, డిసెంబర్ 21: జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నిర్వహించిన సృజన టెక్ ఫెస్టివల్ ఆకట్టుకున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వనపర్తి, మహబూబ్‌నగర్, గద్వాల, పెబ్బేరు మహిళా కళాశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని వినూత్న ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థుల్లో భావి శాస్త్రవేత్తలను, నూతన ఆవిష్కరణల దిశగా పెంపొందించేందుకు ఈ సృజన టెక్ ఫెస్టివల్ ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖర్ తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన పెబ్బేరు మహిళా కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారని ఆయన చెప్పారు. ఈ పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా బీఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ కార్తీక్‌రెడ్డి, జేపీఎన్‌సీ సీఈసీ డిపార్ట్‌మెంట్ హెడ్ రాజేశ్‌కుమార్ వ్యవహరించారు. అనంతరం విద్యార్థినులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

లబ్ధిదారులకు ప్లాట్ల పట్టాలు

- 'అడ్డం వేస్తున్నారు'..కథనానికి ఎఫెక్ట్

నమస్తే ఎఫెక్ట్

గద్వాల అర్బన్, డిసెంబర్ 21 : నమస్తే తెలంగాణ దిన పత్రికలో గురువారం ప్రచురితమైన ప్లాట్‌ల పంపిణీ విషయంలో 'అడ్డం వేస్తున్నారు..' అనే కథనంపై ఉన్నతాధికారులు స్పందించారు. ధరూర్ మండలంలోని రేవులపల్లి గ్రామం ముంపునకు గురికాగా ప్రభుత్వం ఆర్ఆర్ సెంటర్ ఏర్పాటు చేసి వారికి సురక్షితమైన ప్రదేశంలో ప్లాట్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కొంత మందికి పంపిణీ కూడా చేశారు. ఈ క్రమంలో కొంతమంది పాలకులు అడ్డు చెప్పడంతో ఎన్నికల కోడ్ ఉందంటూ అధికారులు ప్లాట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేశారు. ప్రభుత్వం మారడంతో పంపిణీ ప్రక్రియను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుత పాలకులు ఇప్పుడే ప్లాట్లు పంపిణీ చేస్తే తమకు పేరు రాదని ఉద్దేశంతో మళ్లీ ప్లాట్ల విస్తీర్ణం పెంచి కొత్త లే అవుట్‌ను ఏర్పాటు చేసి పంపిణీ చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ సమస్య 'నమస్తే తెలంగాణ' దృష్టికి రావడంతో 'అడ్డం వేస్తున్నారు..'అనే కథనాన్ని ప్రచురించడంతో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్లాట్లను పంపిణీ చేయాలని అదేశాలు జారీ చేశారు. దీంతో ధరూర్ మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో గురువారం 120మందికి ప్లాట్ల పట్టా పత్రాలను పంపిణీ చేశారు. ఇంకా ఈవారం అంతటా పంపిణీ కార్యక్రమం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

విద్యార్థినులతోజెడ్పీహెచ్ఎస్‌హె చ్ఎంలు, పీడీ

ధరూర్, డిసెంబర్ 21 : ఎస్‌జీఎఫ్ స్టేట్ లెవెల్ క్రికెట్ పోటీలకు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు పీడీ శ్రీనివాసులు తెలిపారు. అండర్ -17 బాలికల విభాగంలో తొమ్మిదో తరగతికి చెందిన మనీషా, సుహానా ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థినులు ఈనెల 23 నుంచి 27 వ తేదీ వరకు భద్రాచలంలో జరిగే స్టేట్ లెవెల్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు గురువారం అభినందించారు.

రాష్ట్ర హాకీ అసోసియేషన్ సభ్యుల ఎంపిక

వనపర్తి టౌన్, డిసెంబర్ 21 : తెలంగాణ హాకీ రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో వనపర్తి జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.కుమార్ , సహాయ కార్యదర్శిగా ఈశ్వరమ్మ సభ్యులుగా ఎంపికయ్యారని హాకీ అసోసియేషన్ నాయకులు వెల్లడించారు. అదే విధంగా ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ గౌడ్, కొండ విజయ్‌కుమార్ మొత్తం నలుగురు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారని వనపర్తి జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు శిరీష, రామ్మోహన్ తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎంపికైన వారికి వనపర్తి హాకీ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు స్కాలర్స్ విద్యార్థి

వనపర్తి టౌన్, డిసెంబర్ 21: ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో స్కాలర్స్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి సాయికృష్ణ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గురువారం కళాశాల పీడీ విజయ్‌కుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారుడిని ప్రిన్సిపాల్ శ్రీధర్, యాజమాన్య సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వరప్రసాద రావు, నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సత్యనారాయణరెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు.

యాసంగి పంటలు సాగు చేయొద్దు

వీపనగండ్ల, డిసెంబర్ 21 : జూరాల కాల్వ ఆయకట్టు పరిధిలోని వీపనగండ్ల, చిన్నంబావి మండలాల రైతులు యాసంగి సీజన్‌లో పంటలు సాగు చేయొద్దని ఏవో ఢాకేశ్వర్ గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఎగువ ప్రాంతంలో వర్షాలు సకాలంలో రానందున జూరాల డ్యాంలో నీటి నిల్వ తక్కువగా ఉన్నందున ఆయకట్టుకు సంబంధించిన సాగునీరు విడుదల చేయడం సాధ్యంకాదన్నారు. గోపల్‌దిన్నె రిజర్వాయర్‌పై ఆధారపడాల్సిన వీపనగండ్ల, చిన్నంబావి మండలాల రైతులు యాసంగిలో పంట సాగు చేయవద్దని సూచించారు.

చింతల ముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మల్దకల్, డిసెంబర్ 21: మండలంలోని పాల్వాయి గ్రామంలో వెలిసిన చింతలముని రంగస్వామి, నల్లారెడ్డి స్వాముల బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం బిందెసేవతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ రంగులతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివరామిరెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి శనివారం వరకు మూడురోజులపాటు జాతర కొనసాతుందన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కృష్ణా నదిలోని నీటిని ప్రజలు కాలి నడకన తెచ్చి చింతలముని రంగస్వామి , నల్లారెడ్డి దేవత విగ్రహాలను అభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌తోపాటు ఎంపీటీసీ యశోదమ్మ, నాయకులు ఎల్లప్ప, జీవన్‌రెడ్డి, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదినీ టినితీ సుకొచ్చినగ్రామస్తులకు స్వాగతంప లుకుతున్నస ర్పంచ్

మన ఊరు-మనబడి పనులు పూర్తి చేయాలి

అయిజ, డిసెంబర్ 21: మన ఊరు-మన బడి పనులు సత్వరమే పూర్తి చేసి భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎంఈవో నర్సింహులు కాంట్రాక్టర్‌కు సూచించారు. గురువారం మండలంలోని మేడికొండ జెడ్పీహెచ్ఎస్‌లో చేపడుతున్న మన ఊరు-మనబడి పనులను ఎంఈవో పరిశీలించారు. రూ.కోటి అంచనాతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగంగా చేపట్టాలని సూచించారు. భవన నిర్మాణం పూర్తి చేస్తే విద్యార్థులకు గదుల కొరత తీరడంతోపాటు మౌలిక వసతులు సమకూరుతాయని పేర్కొన్నారు. పనులు జాప్యం లేకుండా జరిగేలా చూడాలని హెచ్ఎంను కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం క్రైప్ప తదితరులు ఉన్నారు.

విద్యార్థికి చదవడం, రాయడం నేర్పాలి

ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా నేర్పించాలిన అవసరం ఉపాధ్యాయులపై ఉన్నదని ఎంఈవో నర్సింహులు ఆదేశించారు. గురువారం మండలంలోని మేడికొండ స్కూల్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్‌పై ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ శిబిరానికి ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి తరగతిలోని విద్యార్థులందరూ విద్యలో రాణించేలా బోధించాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ రాములు, హెచ్ఎం కర్రెప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాలు పెంచాలి

పాన్‌గల్, డిసెంబర్ 21: విద్యాసామర్థ్యాలు పెంచాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బండపల్లి, కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి తండా, జమ్మాపూర్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఉన్నారు.

కోర్టు ఆవరణలో క్రిస్మస్ వేడుకలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 21 : జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్జిలు రవికుమార్, జానకి ముఖ్య అతిథులుగా హాజరై కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు తన బోధనలతో శాంతి, సహనం, ప్రేమ, కరుణను ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. యేసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం జిల్లాలోని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్, సీనియర్ న్యాయవాదులు నాగేశ్వర్, భరత్‌కుమార్ ఉన్నారు.

అయిజ సంతబజార్ బస్తీ దవాఖానలో..

అయిజ, డిసెంబర్ 21: పట్టణంలోని సంతబజార్ బస్తీ దవాఖానలో వైద్యబృందం గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకొన్నారు. ప్రాథమిక వైద్యాధికారి మధుబాబు ఆధ్వర్యంలో కేక్ కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో డాక్టర్లు విష్ణు, హేమ, మానస, అక్షయ, నందిని, స్టాఫ్‌నర్సు సంతోషి, ఏఎన్ఎంలు చిట్టెమ్మ, వరలక్ష్మి, శ్రీదేవి, పుష్ప, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కటింగ్‌చేస్తున్న బార్ అసోసియేషన్‌స భ్యులు

ఎంఈవో కృషితో వంట సిబ్బంది ఏర్పాటు

వనపర్తి రూరల్, డిసెంబర్ 21 : మండలంలోని కిష్టగిరి, పెద్ద తండా గ్రామాల్లోని పాఠశాలల్లో కొన్నినెలలుగా వంట సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులకు అన్నం వండే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని కమిటీ సభ్యులతోపాటు స్థానిక నాయకులతో మాట్లాడి వంట వండేందుకు మనుషులను ఏర్పాటు చేసి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండేందుకు తోడ్పాటునందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక నాయకులతోపాటు ప్రధానోధ్యాయురాలితో మాట్లాడి భోజన ఏర్పాటుకు కృషిచేశామన్నారు. ఆయన వెంట పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడిలోనే ఉండాలి

పెద్దమందడి, డిసెంబర్ 21: బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని హెచ్ఎం శంకర్‌గౌడ్ అన్నారు. మండలంలో మనిగిల్ల గ్రామంలో ఎస్సై హరిశ్చంద్రగౌడ్, సీఆర్పీ లావణ్యతో కలిసి గురువారం ఆయన బడికి హాజరు కాని విద్యార్థుల ఇండ్ల వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం బడికి పంపాల్సిన అవసరం గురించి వారితో చర్చించారు. తల్లిదండ్రులు లేని పిల్లలను హాస్టళ్లలో చేరుస్తామని తెలిపారు. బడి బయటి పిల్లల కోసం పోలీస్ శాఖ సిబ్బంది కూడా ఇల్లిల్లు తిరగడం హర్షించదగ్గ విషయమని, అందుకు విద్యాశాఖ తరపున పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలు